

విన్ధ్యవాసిని

ఫిబ్రవరి, 7–1981 .... సాయంత్రం గం. 5.00.

అప్పటికి అరగంటనుంచీ పేచీ పెడుతున్నాడు గోపీ, అమ్మదగ్గిర. "మా ఫ్రెండ్స్ అంతా వెళుతున్నారు సర్కస్‌కి, నేనూ వెళతానమ్మా" అని.

గోపీకి పద్నాలుగేళ్ళు. ఈమధ్యే అప్పుడప్పుడు ఆ అబ్బాయిని స్వతంత్రంగా, స్నేహితులతో సినిమాలకి వెళ్ళనిస్తోంది సులోచన. అయినా ప్రతీసారీ ఒంటరిగా పంపటం అంటే భయమే. ఎంతో మొండిచేసి గొడవపెడితే తప్ప పంపించదు.

"ఇలాహఠాత్తుగా అడిగితే నేనేంచేసేదిరా! మీ నాన్నగారేమంటారో, ఆయనకి చెప్పి వెళితే బాగుండేది."

"పోమ్మా... నాన్న ఎప్పుడొస్తారని అడగటం?"

"అంత పట్టుదలగా ఉన్నవాడివి, ఉదయమే అడగాలిసింది. ఇప్పుడు నన్నుపీడిస్తే ఎలాగా! పోనీ రేపు వెళుదువుగాన్లేరా."

"మా ఫ్రెండ్స్‌అంతా ఈరోజే వెళుతున్నారమ్మా. నేనూ సరదాగా వెళదామనుకుంటే, నువ్వు రేపు వెళ్ళమంటావేమిటి? అసలు ఇవాళ స్కూల్ పిల్లలకి కన్సెషన్ ఇస్తున్నారు-తెలుసా?"

"ఇస్తే ఇచ్చారులే. రేపో, ఎల్లుండో మనం అంతాకలిసి వెళదాం. నాన్నగారికిచెపుతాన్లేను"

"ఆఁ ఇకవెళ్ళినట్లే. ఆరునెలలయి వెళుతూనే ఉన్నాంగా? రేపోమాపో సర్కస్ ఎత్తేస్తారుకూడా."

"అబ్బబ్బ. ఏమిట్రా నీగొడవ.... ముందు టిఫిన్ తినటం కానియ్యి చూద్దాం"

"ఉహూ. నాకేంవద్దు. సర్కస్‌కి పంపిస్తావా లేదా ముందు చెప్పు"

"బావుందిరా.... అయితే నీవు అడిగిందానికి సరే అంటేనే తిండి తింటావన్నమాట. సరే వెళుదువుగానిలే ఇంకొంచం ఉప్మావేయనా?.. మీనాన్నగారడిగితే నువే జవాబుచెప్పుకోవాలి వచ్చాక. నాకేంతెలీదంటాను"

"అమ్మా, మరినేనూ...." అప్పుడే ఏడుపు ముఖం పెట్టేశాడు చిన్నవాడు సురేష్.

"చూశావా, నువ్వెళితే వీడూరుకుంటాడా?"

"పోనీ, వాణ్ణి తీసికెళతాలేమ్మా. సరేనా?" గోపీకి హుషారు వచ్చేసింది.

"ఎలాగయినా నీమాట చెల్లించుకుంటాను, అంటావు? అంతేనా? సరే.... మరి ఇద్దరూ గబగబా ముఖాలు కడిగి బట్టలు మార్చండి"

* * *

సాయంత్రం, గం. 6.00–

ఊరికి కొంచం దూరంలో విశాలమయిన మైదానంలో వేయబడిన సర్కస్ గుడారం చుట్టూ లయిట్లు ఒక్కొక్కటే వెలుగుతున్నాయి. ఇంకా పూర్తిగా చీకటి పడలేదు కానీ, ఇంకొంచం సేపు అయితే, ఆవేళ అమావాస్య అన్న విషయాన్ని మరిపిస్తాయి, సర్కస్ లయిట్లు.

సర్కస్ డేరా ముందుభాగంలో మూడు రకాల టికెట్ కౌంటర్లముందర, అరమైలు వరకూ వ్యాపించిన క్యూల్లో నిలుచుని ఉన్నారు జనం. అయినా ఇంకా వచ్చేవారు వస్తూనే ఉన్నారు. మైదానంలో కుడివైపుగా వాహనాల కోసం కేటాయించబడిన జాగా అప్పుడే సైకిళ్ళు, స్కూటర్లు, కార్లతో నిండిపోయి ఉంది.

ఆరునెలలక్రితం ఈ ఊరొచ్చిన 'విక్టరీ సర్కస్' మరో వారం రోజులు మాత్రమే ఇక్కడ ఉండబోతున్నది. ఇవాళ స్కూలు, కాలేజీ విద్యార్థులకీ, పదిహేను సం॥లోపు పిల్లలకి కన్సెషన్ రేటులో టికెట్లు ఇస్తామని ప్రకటించారు. అందుచేతే, ఈరోజు ఇంత జనం ఇక్కడ పోగయారు.


క్యూల్లో నిలుచునిఉన్న వారిలో మూడు వంతులు పిల్లలు, అందులోను అయిదారేళ్ళ లోపువారు హెచ్చుగా ఉండటం, అక్కడ బెలూన్లు, బూరాలు, వేరుశెనక్కాయలు, మురుకులు, మిఠాయిలు అమ్ముకునేవారికి ఉపయోగంగా ఉంది. ఒకరితో ఒకరు పోటీగా కేకలువేస్తూ తమ జంగిళ్ళలోఉన్న వస్తువులు అమ్ముకుంటున్నారు.

చిన్నపిల్లలని ఎత్తుకునీ, చేతులు పట్టుకుని నిలచునీఉన్న పెద్దవాళ్ళకి, ఈ అమ్ముకునే వాళ్ళతో, పెద్ద బోరుగాఉంది. కానీ పిల్లల పోరు పడలేక ఏదో ఒకటి తప్పనిసరిగా కొని పెడుతున్నారు. వెంట పిల్లలెవరూలేని, పడుచు జంటకు, వయసు మళ్ళినవారు తినుబండారాలు కొని తినటంలో, చిన్నపిల్లలకేమీ తీసిపోవటంలేదు.

రెండో తరగతి టికెట్ల క్యూలో పదవవాడు తాలూకాఫీసు గుమస్తా నారాయణ భార్యనీ, ఏడాది కొడుకునీ తీసుకుని సర్కస్‌కి వచ్చాడు. పిల్లాడు కొంచంసేపటినించీ పాలకోసం గోలచేస్తున్నాడు లోపలికివెళ్ళి కూరున్న తర్వాతగానీ వాడికి పాలిచ్చేవీలులేదు. దిగాలుగా ఉంది సువర్ణకి. అసలేఆమెకీ సర్కస్‌కి రావటం ఇష్టంలేదు. "ఏదయినా మంచి సినిమాకి వెళ్ళక ఏం సర్కస్?" అని ఆమె అభిప్రాయం.

"సినిమాలకేం ఎప్పుడూ ఉండేవే. సర్కస్ ఎప్పుడోగానీరాదు. బుజ్జిగాడుకూడా చూస్తాడు

**సరిగ్గా అప్పుడే సర్కస్ ద్వారానికి ముందర ఒక పోలీస్‌జీప్‌వచ్చి ఆగింది దానిరాకని అంత దూరంనించే గమనించిన మేనేజర్, అతని అసిస్టెంటు హడావిడిగా బయటకి పరిగెత్తి వచ్చారు. జీప్‌లోంచి హుందాగా దిగుతున్న ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్రావుకి నమస్కారాలుచేసి నిలుచున్నారు.**



"సర్కస్ అయితే" అని బలవంతాన లాక్కొచ్చాడు నారాయణ.

అందుకే భార్యవిసుగుని గమనించి పిల్లాణ్ణి దగరికి పిలుచుకున్నాడు ఏవో మాటలుచెప్పి మరిపిస్తూ పైకెత్తి మెడమీద ఎక్కించి కూర్చోబెట్టుకున్నాడు. బూరకొని పెట్టాడు ఆడుకుందుకు అప్పటికి బుజ్జిగాడు ఏడుపు మానేసి కేరింతలుకొట్టి నవ్వటం ప్రారంభించాడు

"చూపేవా?" అన్నట్లు భార్యవయిపు చూసి కళ్ళెగరేసాడు నారాయణ

"సర్లే సంబడం" అని మూతి విరిచింది సువర్ణ.

బుజ్జిగాడెప్పుడూ అంతే! వాడికి వాళ్ళ నాన్నదగ్గర చేరిక ఎక్కువ. వాడి ఏడుపుమాని


పించి. నవ్వించేందుకు ఏంచేయాలో నారాయిణకి బాగాతెలుసు.

టికెట్లు ఇవ్వటం ప్రారంభించారు. క్యూల్లో కదలిక మొదలయింది.

* * *

సాయంత్రం. గం. 7.00—

టికెట్స్ అయిపోయాయని కౌంటర్లు మూసేసి పదినిముషాలు అయింది. దాదాపు జనం అంతా లోపలికి వెళ్ళిపోయారు. ఆల స్యంగా వచ్చినవారు, కొల్లేటి చాంతాళ్ళలాంటి క్యూల చివర్లో ఉన్నవారు చివరికి వట్టిచేతులతో వెనక్కి వెళ్ళిపోవటం తప్పలేదు.








### మంచివి

"ఏమండీ! మీరు తెచ్చిన దీపావళి అవుట్లు ఒక్కదానికీ ఒత్తులులేవండీ." అంది విశాల, విశ్వంతో.

"మంచివి చూసి తెమ్మన్నావుగా.... అందుకే ఒత్తులు గట్టిగా లాగి చూసి తెచ్చాను....." అన్నాడు విశ్వం.

—ఎ.సత్యప్రసాద్ (బండారులంక)

అప్పుడే పార్కింగ్ స్థలం దగ్గిర ఒక స్కూటర్ వచ్చి ఆగింది. వెనుకసీట్లో తండ్రి నడుంచుట్టూ చేతులేసి కూరుచుఉన్న 'రాజా' ఒక్కగెంతులో కిందికి దిగాడు. ముందర నిలుచుని ఉన్న మూడేళ్ళ పాప 'చిన్ని'ని, కిందికి దింపాడు రఘురాం.

స్కూటర్ పార్కుచేసి, లాక్ చేసి, ఎదురొచ్చిన కుర్రాడికి చిల్లరఇచ్చి, రసీదులాంటి కాగితమ్ముక్క తీసి జేబులో వేసుకున్నాడు. పిల్లలిదరి చేతులు పట్టుకుని దేరావయిపు అడుగులు వేసాడు.

"డాడీ! బయట ఎవరూ జనం లేరేం?" అడుగుతున్నాడు రాజా. వాడికి ఎంత ఎక్కువ జనం కనిపిస్తే అంత 'థ్రిల్' అన్నమాట.

"టయిమయిందిగా. అందరూ లోపలికి వెళ్ళిపోయుంటారు.... అడిగోచూడు టిక్కట్లు కూడాఅయిపోయాయి. కౌంటర్లు మూసేసారు"

"మరి మనకో టికట్లు?"

"ఇదిగో. నేను ముందరే తెప్పించి పెట్టేశాన్రా"

"డాడీ! మరయితే మనం ముగ్గురం సర్కస్ చూస్తే, మమ్మీ ఎట్లావెళుతుంది? ఎవరు తీసికెళతారు?"

"మమ్మీకి ఒంట్లో బాగులేదుకద! మరి త్వరలో మీకో తమ్ముడో, చెల్లాయో పుడితే, మళ్ళీ ఈ సారి సర్కస్ వచ్చినప్పుడు అందరం కలిసిచూద్దాం. ఏం?"

పాప త్వరగా అడుగులు వేయలేకపోవటం చూసి, ఎత్తుకున్నాడు రఘురాం. రాజా చేయి వదిలంగా పటుకుని లోపలికి అడుగుపెట్టాడు.

అప్పటికి సర్కస్‌లో మొదటి అంశం జరుగుతోంది.



## అలాగే

"ఏమయ్యా టైలరూ! కొత్త జాకెట్‌కి చేతిమీద చిరుగేమిటి?" అడిగింది కోపంగా శ్రీలత.

"మీరే కదమ్మా ఆ జాకెట్ ఎలా వుందో అచ్చం అలాగే కుట్టమని పదే పదే చెప్పారు...." అన్నాడు టైలర్ తాతారావు.

— బి. కుమారి (విజయవాడ)

వలయాకారంలో ఉన్న సర్కస్ గుడారంలో చుట్టూరా గాలరీలు, రెండు రకాల కుర్చీలు వరసలుగా అమర్చిఉన్నా. మధ్యనున్న వృత్తాకారపు ఖాళీస్థలంచుట్టూ, బోనులాగా ఇనుప కమ్మీలున్న చట్రాలు తాళ్ళతోకట్టి అమర్చబడి ఉన్నాయి. దానిలోపల రెండు సింహాలు, ఒక పులి, రెండు చిరుతలు 'గాండ్రుగాండ్రు'మని అరుస్తూనే పొడవాటి కోటు, తెల్లనిటోపీలో ఉన్న రింగ్ మాస్టర్ చెప్పిన విధంగా చేస్తున్నాయి.

ఊపిరి బిగబట్టి చూస్తున్నారు ప్రేక్షకులు

రఘురాం చేతుల్లోఉన్న పాప ముందు భయంతో కళ్ళు మూసుకుని గట్టిగా తండ్రిని కరుచుకుని ఉండిపోయినా, మెల్లిగా కళ్లు తెరిచి చూస్తోంది.

"డాడీ! మరి ఆకమ్మీలు అలా తాళ్ళతో కట్టారుకదా? అవి తెగిపోయి అన్నీపడిపోతే.... పులులన్నీ మనమీదికి వొచ్చెయ్యవా?" రాజా ముఖంలో భయంకన్నా ఎక్కువ క్యూరియాసిటీయే కనిపిస్తోంది.

"మంచిప్రశ్నే" అని కొడుకు తెలివికి మురిసిపోతూ, "అంత సులభంగా ఊడవు రాజా ఆ కమ్మీలు. ఒకవేళ అలాంటిదేమయినా జరిగినా, అదిగో వెనకాల బోన్లు కన్పిస్తున్నాయి కదూ? జంతువులన్నిటినీ వాటిలోకి పంపించేసి తలుపులు బిగించేస్తారు. అవసరమయితే రింగ్ మాస్టర్‌కి ఎవరయినా సహాయంవస్తారు" వివరంగా చెప్పాడు రఘురాం.

ఒక పదిహేనేళ్ళ కుర్రాణ్ణి రప్పించాడు రింగ్ మాస్టర్. పెద్దగా తెరచిఉన్న సింహం నోట్లో తలదూర్చమని చెబుతున్నాడు వాడికి.

సరిగా అప్పుడే సర్కస్ ద్వారానికి ముందర ఒక పోలీస్‌జీప్‌వచ్చి ఆగింది. దానిరాకని అంత దూరంనించే గమనించిన మేనేజర్, అతని అసిస్టెంటు హడావిడిగా బయటికి పరిగెత్తి వచ్చారు. జీప్‌లోంచి హుందాగా దిగుతున్న ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్రావుకి నమస్కారాలుచేసి, చేతులు నలుపుకుంటూ నిలుచున్నారు. లోపలేమో బెదురు. ఇప్పుడెందు కొచ్చాడీయన అని.

వెనుక సీట్లోంచి, ఈశ్వర్రావు అమ్మగారు, భార్య, ముగ్గురు పిల్లలుదిగాక, మేనేజరు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు. పక్కనున్న అసిస్టెంటుకి కూల్‌డ్రింక్స్‌తెమ్మని పురమాయించబోయాడు. తలమీద టోపీతీసి చేతులో పెటుకొని, మీసాలు సవరించుకుంటూ, "వద్దొద్దు నేను వెళ్ళాలి. ఇప్పుడలాంటివేమీ పెట్టుకోవద్దు. ఇదుగో మావాళ్ళు సర్కస్ చూడ అంటే.... నాకెలాగూ వీలు అవదు. అంద కని..."

ఇనస్పెక్టర్‌గారి పెదవులమీద ~~నవ్వు చూసి, "మంచిదిసార్....రండమ్మగారు....షో ఇప్పుడే మొదలయింది" అని ఆహ్వానించాడు మేనేజర్ రంగస్వామి.

అప్పటికి అతి ముఖ్యమయిన మొదటి అంశం కాస్తా అయిపోయిందనిచెబితే, ఇనస్పెక్టర్‌గారు కాస్తా ఆ పులుల్నీ చిరుతల్నీ మళ్ళీ ఎక్కడ ఆడించమంటాడో అన్నంత బెరుగ్గా, గబగబా లోపలికి దారితీసాడు.

ఈశ్వర్రావు జీప్ఎక్కి వెళ్ళిపోయాడు.

అత్త, కోడలు, ముగ్గురు పిల్లలు రంగస్వామివెంట లోపలికి నడిచారు. ఇలాంటి


జనవరిలో ప్రారంభం...
సుమిత్ర
తెలుగు (నవల) మాస పత్రిక
ప్రారంభ సంచికలో...
కుమారి అప్పన రజనీ శకుంతలగారి కలం నుండి వెలువడిన "మోడువారిన మొగ్గలు"(?) నవల నవలను చదవండి. ఈ నవలతోబాటు ఉత్తమ కథ, బహుమతి పొందిన మోనో కార్టూను, జోక్స్, "ఈనెల సుమిత్ర అందాలరాణి" మరియు రూ॥ 1,500/- నగదు బహుమతి క్విజ్ పోటీ ఉంటాయి.
132 పేజీలున్న సుమిత్ర వెల కేవలం 2 రూ॥ మాత్రమే!
పత్రిక విడుదల తేదీకి ముందు సాలు చందా రూ॥ 20 M.O. పంపి రూ॥ 3000/- నగదు బహుమతుల గిఫ్ట్ కూపన్ ఉచితంగా పొందండి.
ఏజన్సీకొరకు సంప్రదించండి
మేనేజరు, సుమిత్ర, విజయబుక్‌వరల్డ్,
40/1, ఎ.వి. రోడ్డు, బెంగుళూరు-2

ముఖ్య అతిథులకోసం కేటాయించి ఖాళీగా ఉంచిన, గుడారంమధ్యన షో జరిగే ఖాళీ స్థలానికి దగ్గరగాఉన్న సోఫాలల్లో తీసికెళ్ళి కూర్చోబెట్టాడతను వాళ్ళని.

* * *

రాత్రి. గం. 9-00....

మామూలుగా ఏ సర్కస్‌లో అయినా, రెండు ముఖ్యమయిన అంశాలు తప్పకుండా ఉంటాయి. ఒకటి పులి, సింహంవంటి క్రూర జంతువుల ప్రదర్శన, మరొకటి ఆకాశమంత ఎత్తున ఏర్పరచిన ఊయలల్లో అయిదారు మంది ఆరితేరిన కళాకారులు అవలీలగా ఊగుతూ ఫీట్సుచేయటం. దీన్నే 'ట్రపీజ్' అంటారు. ఈ రెండు ముఖ్యమయిన అంశాలకీ కొంత సమయాన్ని వెచ్చించి, కొన్ని ప్రత్యేకమయిన ఏర్పాట్లుచేయవలసి ఉంటుంది. అందువల్లనే, ఒక షో చివర అంశంగా ఉన్నది, అనే ఏర్పాట్లతో రెండవ ఆటకి మొదటి అంశం అవుతుంది

ఇవాళ షో చివరి అంశంగాఉన్న 'ట్రపీజ్' కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. అప్పటికి ఆకలికీ, నిద్రకూ ఆగలేని పిల్లలు సన్నసన్నగా గోల మొదలుపెడుతున్నారు. కానీ బాండ్ బాక్సులోనుండి తారస్థాయిలో వస్తున్న పాశ్చాత్య సంగీతశబ్దాలు ప్రేక్షకుల శబ్దాలని అణచి వేస్తున్నాయి.

డేరా పైకప్పుకి ఉన్న కమ్మీలనుండి వేలాడుతున్న నైలాన్‌తాళ్ళతో ఊయలలు కట్టారు ఆటగాళ్ళొక్కొక్కరే తాటినిచ్చెనల సహాయంతో పైకి ఎక్కుతున్నారు. వారిలో పదహారు సం. మొదలు, నలభయి సం. వయసు వరకు స్త్రీ పురుషులిద్దరూ ఉన్నారు.

డేరాకప్పునుండి పది అడుగుల దిగువన చెక్క పలకలతో చిన్నప్లాట్‌ఫారాల్లా అమర్చి ఉన్నాయి. ఎక్కిన వారంతా రెండు జట్లుగా ఈ బల్లలమీదికిచేరి నిల్చున్నారు ఒక్కొక్కరుగా ఊయల అంది పుచ్చుకుని ఆ చివరినుంచి ఈ చివరికి ఊగుతున్నారు. ఒక్కొక్కసారి రెండు చేతులతో, మళ్ళీ రెండు కాళ్ళతో రకరకాలుగా ఊగుతున్న వారిని చూస్తుంటే, అబ్బ, అంత ఎత్తునుండి చేయిజారితే అనిపించకమానదు చూస్తున్నవారికి. అలా చేయిజారిన వారి రక్షణార్థమే, పెద్దవల ఒకటి కింద కట్టారు ఊగుతున్నవారు, ఒక బల్లమీది నుండి రెండో బల్లమీదికి మారుతున్నారు నేర్పుగా, అతి జాగ్రత్తగా.

బఫూన్ ఒకడు కిందామీదాపడి నిచ్చెన సహాయంతో ఒక బల్లమీదచేరాడు అక్కడున్న వారంతా కలిసి ధైర్యంచెప్పి, ఒక ఊయల కడ్డీ పట్టించి కిందికి విడిచారు. "అమ్మో, బాబో" అని కేకలువేస్తూ, భయంనటిస్తూ ఊగుతున్నాడు ఎలాగో అవతలి బల్లమీదికి చేరాడు.

అక్కడి వాళ్ళంతా కలిసి మళ్ళీ ఊగమని పంపించారు.

పిల్లలంతా చప్పట్లుకొట్టి అరుస్తూ, చూస్తున్నారు-ఈ బఫూన్ ఎప్పుడు చెయిజారి వలమీద పడిపోతాడా అని.

రెండుసార్లు అటూఇటూ ఊగి, రెండు చేతులూ వదిలేసి కేకలువేస్తూ బఫూన్ కింద పడటం మాత్రమే ప్రేక్షకులకి తెలిసింది.

కానీ అతను పడేటప్పుడు, రెండు చేతులూ పైకప్పు వయిపుచూపుతూ 'నిప్పు' అని ఊపిరి బిగించి కేకవేయటం, పైనున్న ట్రపీజ్ కళా



### భయమా ?

జూకి వెళ్ళారు తాతారావు, తాయారు తాతారావు చెయ్యివదలకుండా గట్టిగా పట్టుకునే వుంది తాయారు-

"ఎందుకలా పట్టుకున్నావు? చెయ్యి వదులు, నీకు జంతువులంటే భయమా?" అడిగాడు తాతారావు.

"ఏం కాదు, వదిలేస్తే మీరు వాటిలో కలిసిపోతారని" చెప్పింది తాయారు.

—టి. వెంకటేశ్వరరావు (అంబాజీపేట)


అన్ని రకముల వంట వసులకు.

JOHNSON



కుకింగ్ రేంజి

సోనో విజన్,

ఏలూరురోడ్డు, విజయవాడ-2.

Sevaroo

## దరఖాస్తులు కోరబడుచున్నవి

ఉద్యోగములు:- 1, Clerks. 2) Cashiers. 3) Accountants 4) Field Man. 5) Field Assistant. 6) Field Mastry. 7) Sub-Assistant. 8) Sugar Cane Asst. 9) Craft Teachers

జీతము :- రూ॥ లు 480/- నుండి 720/- వరకు

విద్యార్హత :- 7th Pass to SSC, Inter, Degree Pass or Fail.

పైన తెల్పిన విద్యార్హతలు గలవారు అగ్రికల్చర్/అకౌంటెన్సీ/బ్యాంకింగు కోర్సులలో Regular / Post ద్వారా శిక్షణపొంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షలందు ఉత్తీర్ణులైన వారు పై ప్రభుత్వ ఉద్యోగములలో నియమింపబడుటకు అర్హులు.

రెగ్యులర్ విద్యార్థులకు భోజనము, హాస్టలువసతికలదు. దరఖాస్తు ఫారము పూర్తి వివరములకు 12 రోజులలోగా 6 పదిపైసల పోస్టల్ స్టాంపులు క్రింది అడ్రసుకు పంపి పొందవచ్చును.

PRINCIPAL
S.N.A.T. TRAINING INSTITUTE,
ADDANKI-523 201, Prakasam Dt.



## తెలుసు

రోజులాగే పార్కులో కలుసుకున్నాడు కవనశ్రీ, కవితను.

"ప్రియా! నా కవితలో నవతను పండించే దేవతవు నీవే...." అన్నాడు కవితను కౌగలించుకుని.

"నాకు తెలుసు...." అంది కవిత.

"ఎలా!" అడిగాడు కవనశ్రీ.

"మొన్న సరితతో కూడా ఇదేమాట చెప్పారటక...." అంది కవిత.

—పి. సురేష్‌బాబు (ఒంగోలు)

కారులందరికీ వినిపించింది. అప్పటికి సరిగ్గా డేరా కప్పు మధ్యభాగం గుండా వెళుతున్న ఎలక్ట్రిక్ వైర్లు అంటుకొని కాలిపోతున్నాయి అంతే! అంత ఎత్తునుంచీ, ఒకరినొకరు తోసుకుని అందరూ కింజికి వలమీదికి దూకేయటం, నిప్పు మెల్లిగా ఊయలతాళ్ళని అంటుకోవటం వెంటవెంటనే జరిగిపోయాయి.

ప్రేక్షకుల్లో కొందరికయినా ఏదో ప్రమాదం ముంచుకొస్తోందని అర్థం అయే సరికి, నిప్పు సిల్కు డేగా కప్పు గుడ్డని చేరి అనిటుకొని మంటలు వస్తున్నాయి.

జనంలో అలజడి మొదలయింది. ప్రమాదాన్ని అతి త్వరగా గ్రహించగలిగినకొందరు ఎలాగయినా ఇక్కడినించి బయట పడాలి అని ద్వారం వయిపు కదులుతున్నారు వేగంగా. మరికొందరు ఏం జరురుతున్నదీ అర్థం కాక దిక్కుముఖాలు వేసుకుని చూస్తున్నారు అసలిదేమీ పట్టనివారిలా తమలో తాము కబుర్లు చెప్పుకుంటూ, నిద్రలో జోగుతూ ఉన్నవారూ లేకపోలేదు నిప్పు బాండ్‌బాక్స్ వరకూ చేరుకునే లోపల, అక్కడున్న వాద్యగాళ్ళంతా కిందికి దిగేశారు.

సరిగ్గా అప్పుడే కరెంట్ పోయి లైట్లన్నీ ఆరిపోయాయి. అంతటా అంధకారం. అంధకారంలో వెలుగును ప్రసాదిస్తున్న మంటలు, డేరా మధ్య భాగం మొత్తాన్ని కాల్చి వేస్తున్నాయి.

ప్రేక్షకుల్లో ముందుగా కాలు కదిల్చినవారు అప్పటికే ద్వారాన్ని దాటి అవతల పడ్డారు. మిగతా వారు దారి తెలియని గుడ్డివారిలా. వెర్రెత్తినవారిలా కేకలు వేస్తూ పరుగులు తీస్తున్నారు ఊరికి అరమైలు దూరంలో ఉన్న ఆ ప్రదేశం అంతా జనం హాహాకారాలతో మారు మోగుతోంది.

ఒకరినొకరు వెతుక్కుంటున్న భార్యాభర్తలు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళు, పిల్లలకోసం చీకట్లో తడుములాడుతున్న తల్లిదండ్రులు, తల్లిదండ్రుల కోసం కేకలు వేస్తూ, ఏడుస్తున్న పిల్లలు—ఇందరి మనసుల్లో ఆ క్షణంలో ఉన్న ఆశ ఒక్కటే. ఎలాగయినా ఈ మంటల్లోంచి బయటపడాలి అని. అలాగని వెంటవచ్చిన ఆత్మీయుల్ని వదిలి వెళ్ళలేరు అందుకే కాస్త ముందుకి తోసుకువెళ్ళ గలిగిన వారు కూడా, మళ్ళీ తమవారిని వెతుక్కుంటూ వెనక్కి అడుగులు వేస్తున్నారు.

ఈ తొక్కిసలాటలో దారితెలీని పసి పిల్లలెందరు కిందపడిపోయారో, జనం అడుగుల కింద పడి ఊపిరాడక నలిగిపోతున్నారో ఎవరికీ పట్టటం లేదు.

ఇంత అలజడికీ. చీకటి ఒకటి తోడైంది. ఎవరికీ ఏమీ కన్పించటం లేదు. కళ్ళుండీ గుడ్డివాళ్ళలా, దారి తెన్నూ లేకుండా, ప్రవాహంలో పడి కొట్టుకుపోతున్న వారిలా వెళ్ళిపోతున్నారు ఇంతమందిలో పూర్తిగా వెనుకబడినది. రంగస్థలానికి దగ్గరగా వున్న పై తరగతుల వారే.

రఘురాం కొడుకులిద్దర్నీ తీసుకుని జనంతో బాటు కదులుతున్నాడు. అయినా ఆతని గుండెలు అదిరిపోతున్నాయి. ఇంత జనాన్ని దాటుకుని తను ద్వారం చేరేలోపల డేరాకాస్తా కూలిపోతుందేమో అనిపిస్తోంది. ముందుకు అడుగులు వేస్తూనే ఆలోచిస్తున్నాడు. ఒక ఆలోచన తళుక్కుమంది బుర్రలో.

అంతే దారి మార్చేశాడు. ఒక పక్కగా గాలరీ పలకలు కొన్ని జనం తాకిడికి విరిగిపోయి ఉండటం, మంటల వెలుగులో లీలగా కనిస్తోపింది.

చెప్పలేనంత ఉత్సాహం వచ్చేసింది. పిల్లలిద్దరికీ ఏమి చెయ్యాల్సిందీ చెప్పాడు. ముగ్గురూ కలిసి మట్టిలో బోర్లపడి గాలరీ


PLEASE VISIT

R L C electronics

WHOLE SALE AND RETAIL SHOW ROOM

AT B-2/5 CHIKKADAPALLI MUNICIPAL COMPLEX
HYDERABAD-500 020
FOR ELECTRONIC HOBBY CIRCUIT KITS

RADIO, TAPE RECORDER AND T.V
SPARE PARTS






అన్ని రకముల
కాలిక్యులేటర్లు :
సోనోవిజన్,
ఏలూరు రోడ్డు, విజయవాడ–2.

* ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రత్యేక తగ్గింపు కలదు.

Suvarna

చెక్కల కిందనుంచి పాకటం మొదలుపెట్టారు చిన్ని ఏడుస్తోంది. మోకాళ్ళ మండుతున్నాయని ఒక్కక్షణం ఆగి, పిల్లని సముదాయించుకుందామన్నా వీలు లేదు. మంటలు మెల్లి మెల్లిగా పెద్దవయి ముంచుకొస్తున్నాయి

ఎలాగో ముగ్గురూ దేరా చివరికి చేరారు దేరా గుడ్డ చేతికి తగులుతోంది. పొట్టమీద బోర్లా పడుకుని చేతుల్తో అంతా తడిమిచూసాడు రఘురాం. ఒకచేయి దూరేంత కంత కన్పించటంతో. సంతోషంతో కేకలు వేయాలన్పించింది అతనికి. రెండు చేతులు చేర్చి మెత్తగా మట్టికొట్టుకుని వున్న గుడ్డని చింపి కంత పెద్దది చేశాడు

తల దూర్చి అవతలికి చూశాడు. బాగా లోతుగా వున్న పెద్దగుంట కన్పించింది. జేబులోంచి లైటర్ తీపి వెలిగించి చూశాడు. గుంటలో ఏమి ఉన్నదీ చూసేంత వెలుగు కాదు లైటర్‌ది. అయినా అడుగున చిన్నసీటి మడుగు కదిలినట్లు లీలగా అన్పించింది. అవతలికి వెళ్ళటం అంటే అందులోకి దూకేయటం తప్ప మరోదారి లేదు.

దేరా అవతల ఏం ఉన్నదీ చూసిన తర్వాత విశాళగా అన్పించినా ఒక్క క్షణం అటూ. ఇటూ ఆలోచించాడు రఘురాం. ఎక్కువ లోతేమీ ఉన్నట్లు లేదు. అంతగా నీళ్ళ కూడా ఉండక పోవచ్చు ఈ మంటల్లో ఇరుక్కుని. బూడిద అయే బదులు, ప్రస్తుతానికి ఇందులో దూకటమే నయమనిపించింది. దూకిన తర్వాత ఏం చేయాలి అన్నది అతను ఆలోచించటం లేదు.

ఏం చేయాల్సిందీ రాజాకి అర్థం అయేలా చెప్పి, తను ముందుగా అవతలికి వెళ్ళి అర క్షణం పాదాలు మెత్తగా జారిపోతున్న మట్టి అంచుమీద ఆన్చి. గుంటలోకి దూకేశాడు హఠాత్తుగా గాలిలోకి తేలినట్లయి పాదాలునేల తాకేదాకా అతని మెదడు పనిచేయటం మానేసింది, కింద పాదాలు ఆనిన తర్వాతే తెలిసింది నీళ్ళ మోకాళ్ళదాకా వస్తున్నాయని.

రాజాకిదంతా సినిమాలోలాగా. 'అడ్వెంచర్'లాగా ఉంది. 'రాజా' అన్న తండ్రిపిలుపు విన్పించగానే చెల్లెల్ని కంతలోంచి అవతలికి దూర్చాడు. "వద్దు. భయం నాకు" అని ఆ పిల్ల కేకలు పెడుతున్నా వినిపించుకోకుండా. చిన్నగా అవతలికి తోసేశాడు.

చాపి ఉన్న తండ్రి చేతుల్లో చేరేసరికి పాపకి స్పృహ తప్పిపోయింది, భయంతో గుండెలమీద చేయివేసి చూసాడు రఘురాం ఎక్కడో సన్నగా కొట్టుకొంటున్న ఆ పసిపిల్ల గుండె అతనికి కొండంత ధైర్యాన్నిచ్చింది మరుక్షణంలో రాజా దూకేశాడు.



దద్దమ్మ

"ఒరేయ్ ప్రసాదూ! మా మాస్టారు వట్టి దద్దమ్మరా...." అన్నాడు సత్యం

"ఏం?" అడిగాడు ప్రసాదు.

"చూడు. నేను ఒకటో తరగతినుంచి మూడో క్లాసుకి వచ్చేశాను. ఆయనింకా ఒకట్లోనే వున్నాడు...." చెప్పాడు సత్యం.

-ఎస్. వి. రమణమూర్తి
(అక్కాయపాలెం)

వాడికి నడుములోతు వచ్చాయి నీళ్ళు!

* * *

రాత్రి గం. 10-00........

"అబ్బ! చెడ్డవాసన డాడీ! గలీజుగా ఉన్నాయి నీళ్ళు" అని ముక్కు మూసుకుని రాజా అనటం, రఘురాంకి విన్పించలేదు. సరిగ్గా అదే క్షణంలో సర్కస్ దేరా మొత్తం నేలకూలి, అంతటా మంటలు అలుముకున్నాయి. అక్కడుంది అతని దృష్టి.

"ఆబ్బ! ఎంతమంది దానికింద ఇరుక్కుని అగ్నికి ఆహుతి అవుతున్నారో" అనుకొంటే రఘురాంకి కడుపులో కెలికినట్లయింది. తను ఈ ఆలోచన చేయటంలో కొన్ని నిముషాలు ఆలసించి ఉంటే తామూ అక్కడే....

"ఎంతసేపిక్కడుంటాం ఈ వాసనకి వాంతి వస్తొంది డాడీ! మనం వెళ్ళిపోదాం ఇటునుంచి పైకిఎక్కి" అని గొడవ పెడుతున్నాడు రాజా. వాడు గోల చేస్తున్నా రఘురాంకి కోపం రావటం లేదు, భయపడి. ఏడుపు లంఘించుకోకుండా వాడీ మాత్రం ధైర్యంగా ఉండటమే అతనికి గొప్పగా వుంది.

ఫైరింజన్లు వచ్చాయి. మెల్లగా మంటలొక్కొక్కటి ఆర్పే ప్రయత్నం జరుగుతోంది. మంటల్లో కాలిపోతున్న వార్ని వీలయినంత వరకు ఆసుపత్రికి పంపుతున్నారు అంబులెన్సులలో ఎక్కించి. ఇంతలో పోలీసులకికొందరు వాలంటీర్లు. సర్కస్ చూడవచ్చి ప్రమాదం తప్పించుకున్న కొందరు సహాయంచేస్తున్నారు.

ఆ ప్రదేశ మంతా ఫైరింజన్ గంటలు, అంబులెన్స్ సైరన్లు, జనం హాహాకారాలతో






## అవసరం

అది కులతత్వ నిర్మూలన సంఘం సమావేశం.

అధ్యక్షుడు అవతారం ప్రసంగిస్తున్నాడు.

"ఎంతో మంచి కార్యాన్ని తలపెట్టిన మన సంఘం వర్ధిల్లాలంటే అగ్రవర్ణాల వారినే సభ్యులుగా చేర్చుకోవడం అవసరం"

—పి. పెంచలయ్య (మహమ్మదుపురం)

మారుమోగి పోతోంది. తమ తమఆత్మీయుల్ని పోగొట్టుకొని అక్కడినించి వెళ్ళలేక, తిరిగి పిచ్చివారిలా మంటల్లోకి పరుగెత్తుతున్న వారిని పట్టి ఆపటం, పోలీసు సిబ్బంది తరంగాకుండా ఉండి.

ఒక పక్కగా మంటలు ఆరిన వయిపు కమ్మీలు, చెక్కలు, బల్లలకింద ఇరుక్కుపోయి అరుస్తున్నవారినీ, కాళ్ళూ చేతులు విరిగి స్పృహపోయిన వారినీ, అప్పటికే ఊపిరి విడిచేసిన వారి మృతదేహాలనీ బయటికి తీస్తున్నారు. ఒక పోలీస్ కానిస్టేబుల్, అయిదేళ్ళ పసిపాప శవాన్ని చేతులమీదుగా ఇవతలికి తీసుకొచ్చాడు.

బుటబొమ్మలా ఉన్న పాప మురిపెంగా వేసుకున్న మూరెడు పూలజడ కాలిపోయినా కనిపిస్తోంది చుట్టూ నిలుచున్న వాహనాల హెడ్‌లైట్ల వెలుగులో. చేతుల్లో మాంసం ముద్దలా మిగిలిన పాపని చూస్తూ అతనికి అడుగులు ముందుకు పడటంలేదు. పాతికేళ్ళగా పోలీస్ సర్వీస్‌లో ఉన్న అతని గుండె కరిగి నీరయింది. కాళ్ళలో సత్తువ లేనివాడిలా కూలబడిపోయాడు. కళ్ళనిండా నీళ్ళు ఉబుసుతోంటే బావురుమని ఏడ్చేశాడు.

ఇంతకీ ఆ పాప ఎవరిదో అతనికి తెలీదు!

* * *

ఫిబ్రవరి, 8, 1981.... ఉదయం గం. 6 00....

సులోచన కాఫీ కలుపుతోంది. వరండాలో న్యూస్ పేపర్ విసిరేసిన శబ్దం విన్పించింది. కాఫీ రెండు కప్పుల్లో సర్ది, భర్తకి బెడ్ కాఫీ అందించి తనొకటి పుచ్చుకుంది. ఒక్కో గుక్క కాఫీ చప్పరిస్తూ వెళ్ళి పేపర్ తీసుకొచ్చింది. భర్తకి పేపర్ అందించే లోపల ఆమె దృష్టి హెడ్‌లైన్స్‌మీద పడింది.

"విక్టరీ సర్కస్‌లో అగ్నిప్రమాదం-అరవై మందికి పైగా మృతి-" అని మొదట్లోనే పెద అక్షరాలలో రాసి ఉంది. ఒక్క అంగలో బెడ్‌రూమ్ చేరుకుంది.

"ఏమండీ ఇది చూసేరా?" అంటూ పేపర్లో అక్షరాలను చూపించింది. కూర్చుని కాఫీ తాగుతున్న భర్తకి. అతను పేపర్ అందుకుని వివరాలు చదవసాగాడు.

అటువక్క మరో మంచంమీద ప్రశాంతంగా నిద్రపోతున్న కొడుకులిద్దరి వయిపు చూసుకుంది. గుండెలమీద చేయి వేసుకుని. "ఎంతలో ఎంత ప్రమాదం తప్పింది నా బిడ్డలకి" అనుకుంది.

"ఇంతకీ మన అదృష్టమండీ. వీళ్ళిద్దరూ సర్కస్‌కి వెళ్ళాలని ఎంత పేచీ పెట్టి బయల్దేరారని విన్న సాయంత్రం. టికెట్లు దొరకక వెళ్ళిన గంటకే వెనక్కొచ్చేయబట్టి సరిపోయింది. ఒకవేళ టికెట్లు దొరికి వెళ్ళిపోయుంటే...." ఆపైన మాటలు రాలేదు సులోచనకి, ఏమయి ఉండేది అన్న తలంపుతోనే కలిగిన భయం వల్ల

అతను పైకి ఏం మాట్లాడకుండా పేపర్ చూస్తున్నట్లుంది కానీ లోలోపల. "అవున్నిజమే. మా పిల్లలు మాకు దక్క అదృష్టం ఉండబట్టే తప్పించుకున్నారు" అనుకుంటున్నాడు.

* * *

ఉదయం గం. 7-00....

రఘురాంకి అప్పుడే మెలకువ వచ్చింది. పింకుచూలాలు జానకి భర్త పక్కన రాత్రి అంతాకూర్చుని మేల్కొని గడిపి, ఏ తెల్లవారు జామునో అతని పాదాల దగ్గిర తల పెట్టుకుని నిద్రపోయింది.

భర్త కదిలిన చప్పుడుకి లేచింది జానకి.

"ఎలా ఉందండీ? కాఫీ తీసుకురానా?" అనడిగింది, ఆదుర్దాగా అతని ముఖంలోకి చూస్తూ.

"నాకేమయింది, బాగున్నాను. నువ్వేమిటి అట్లా అయిపోయావు. పిచ్చి. ఇలా రా." అని లేచి కూర్చుని భార్యని దగ్గరకి తీసుకున్నాడు రఘురాం. పక్కనేఆన్చివేసి ఉన్న మంచం మీద రాజా, చిన్న నిద్రపోతున్నారు.

రాత్రి చావు తప్పి కన్ను లొట్టపోయినంత పనయి, భయంతో రెండు చేతులమీదా బిడ్డల నెత్తుకుని, పరుగు వేగంలో అడ్డదారిన పడి పన్నెండు గంటలకి ఇల్లు చేరాడు. తర్వాత జానకి ఏం చెప్పిందీ, ఎలా బట్టలు మార్చుకుని



నూతన యవ్వనం పొందండి.
జీవితసుఖములేనివారు. నరముల బలహీనతధాతు బలహీనతలనుతొలగించుకొనిసర్వవిధముల శక్తిని వృద్ధిచేసికొనియవ్వనసంతోషములతోఆనందమనుభవించవచ్చును. ఇతర చికిత్సలవలనప్రయోజనముపొందకవిసుగుచెందినవారుసర్వవిధముల సంపూర్ణసుఖముపొందుచున్నారు. దీర్ఘరోగములకుచర్మవ్యాధులకు సెక్సుబలహీనతలకుజయప్రదంగాచికిత్సచేయుటలోప్రసిద్ధి. పొందినసెక్సుస్పెషలిస్ట
కవిరాజ్ డా॥ డి. హనుమంతరావు, L.I.M.S.
మహంకాళీవీధి. సికింద్రాబాదు.
సంప్రదించువేళలు: ఉదయం 8 నుండి 12 వరకు మరియు పగలు 3 నుండి రాత్రి 7 వరకు ఆదివారం ఉదయం 8 నుండి 12 వరకు
సలహాఫీజు: రూ॥ 10 లు. మందులచార్జీలుప్రత్యేకం.
ప్రతినెల 4, 5 తేదీల్లో విశాఖపట్టణం హోటల్ డాల్ఫిన్
డాబాగార్డెన్స్‌లో క్యాంపు కలదు.
B.P. RAJU

'క్లాసులు ప్రారంభమయినవి'

**1982 ఫిబ్రవరి 20, 21 తేదీలలో**

6వ తరగతిలోనికి ప్రవేశ పరీక్షలు జరుగును

# సైనిక స్కూలు

## కోరుకొండ, (ఎ. పి.)

★ బాలుర వయస్సు 1982 జూలై 1వ తేదీనాటికి 10-12 సంవత్సరముల మధ్య నుండవలెను డిఫెన్సులోని, ఎక్సు సర్వీసు ఉద్యోగుల, సర్వీసు ఉద్యోగుల పిల్లలకు మరియు షెడ్యూలు కులముల వారికి ప్రత్యేక రిజర్వేషనులు కలవు.

★ కోరుకొండ సైనిక స్కూలుతో సమానముగా ప్రారంభించి చక్కటి హాస్టల్స్ వసతితో పై పరీక్షలకు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం లలో శిక్షణ విచ్చుటలో పేరెన్నికగన్న దక్షిణ భారత దేశమునందలి ప్రప్రథమ విద్యా సంస్థ

ఫోన్ : 22084



## శ్రీ విద్యా విహార్

(ఆదర్శ గురుకుల విద్యా సంస్థ)

లలితానందనగర్, రింగ్ రోడ్. గుంటూరు-522006

బ్రాంచి : దాసరివారివీధి, (కనకదుర్గాటాకీసు ఎదురువీధి)

విజయవాడ-2

ప్రతి సంవత్సరము అత్యుత్తమ ఫలితాలకు, సైనిక స్కూలులో చదువు వందలాది మా విద్యార్థులే మీకు నిదర్శనము.

**ఇంగ్లీషు, తెలుగు మీడియంలో నర్సరీ నుండి 10వ తరగతి వరకు క్లాసులు కలవు.**

★ P.E.T. లు, హాస్టలు వార్డెనులు కావలెను.



### ఘస్తారు

రైల్లో మంగమ్మ, రంగమ్మ పోట్లాడుకుంటున్నారు.

"కిటికీ మూస్తే గాలి ఆడక నేను చస్తాను" అంది మంగమ్మ.

"కిటికీ తెరిస్తే జలుబు చేసి నేను చస్తాను" అంది రంగమ్మ.

ఏం చెయ్యాలో తోచలేదు తోటి ప్రయాణీకులకి

"ముందు కాసేపు కిటికీ మూసెయ్యండి, తరువాత కాసేపు కిటికీ తెరవండి ఇద్దరూ చస్తారు" సలహాచెప్పాడు సలహాలావ్.

—బి విజయకుమార్ (అచ్చంపేట)

మంచంమీద చేరిందీ ఏదీ గుర్తులేదు అంత అలసటతో నిద్రపోయాడు.

పిల్లలిద్దరి ముఖాలు, బట్టలు శుభ్రంగా ఉన్నాయి. రాత్రి తను పడుకున్న తర్వాత, పిల్లల ముఖాలు తుడిచి బట్టలు మార్చి ఉంటుంది జానకి అనుకున్నాడు. రాత్రి తను గుంటలో ఉండగా సర్కస్ డేరా కాలి కూలిపోయిన దృశ్యం ఇంకా కళ్ళకు కట్టినట్లుగా గుర్తుంది అతనికి. ఆ కేకలు, హాహాకారాలే చెవుల్లో గింగురు మంటున్నాయి.

భర్త చేతుల్లో గువ్వలా ఒదిగి ఉన్న జానకి మనసులో ఉన్న ఆలోచన ఒక్కటే-ఆ ఏడు కొండల వాడి దయవల్ల తన భర్త, పిల్లలు తనకు దక్కారని" తన అదృష్టం బాగుండబట్టిగానీ, వీళ్ళే గనుక ఆ మంటల్లో చిక్కుకుని ఉంటే...." అని తలచుకుంటేనే జానకి గుండెలు అదురుతున్నాయి.

* * *

ఉదయం గం. 8-00....

ఒక్కసారిగా వచ్చి పడిన రోగులకి ఊర్లో ఉన్న ఒకే గవర్నమెంటు ఆసుపత్రి చాలకుండా ఉంది. ప్రమాదంలో చిక్కుకున్న వారి బంధువులు, చుట్టాలు, ఆత్మీయులు, స్నేహితులతో అర్ధరాత్రి నుంచి అల్లకల్లో

లంగా ఉన్న ఆసుపత్రి, ఆవరణ ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతోంది.

వార్డుల్లో మంచాలమీదగానీ, మంచాలమధ్య కానీ ఖాళీ స్థలం అంటూ కన్పించడంలేదు ఎక్కడ చూచినా, శరీరంలో ఏదో ఒక భాగం కాలి బొబ్బలెక్కి, బాధకు తట్టుకోలేక అరుస్తున్న వారో, అరిచి అరిచి స్పృహ తప్పిన వారో కనిపిస్తున్నారు.

మృతదేహాలకి వరండాలే గతి అయినాయి బయటున్న వారొక్కొక్కరే వచ్చి తమ వారి కోసం లోపల వార్డుల్లో వెతికి, చివరికి శవాలలో చూచుకుంటున్నారు, కళ్ళనీళ్ళతో.

ఆసుపత్రి ముందర వరండాలో ఒక సోఫా చివర కూర్చుని ఉన్నాడు ఇనస్పెక్టర్ ఈశ్వర్రావు. టోపీ ఒళ్ళో ఉంది. ముందుకి వంగిన తలని పట్టుకుని అతని రెండు చేతులూ కణతల్ని నొక్కుతున్నాయి. కళ్ళు రెండూ ఎరుపు రంగు తిరిగి అగ్ని గోళాల్లా కనిపిస్తున్నాయి వేసుకున్న యూనిఫారమ్ లాగే, మామూలుగా రంపులు తిరిగి కత్తుల్లా నిలుచునే మీసాలునలిగి వాలిపోయి ఉన్నాయి.

ఎవరో "సార్!" అని పిలిచినట్లయితే తలెత్తి చూసాడు.

ఎదురుగా కానిస్టేబుల్ సుందరం నిలుచుని ఉన్నాడు. "నాకొక రెండు గంటలు ఇంటికి వెళ్ళేందుకు పర్మిషన్ కావాలి సార్!" అని ఆయన కారణం అడగకముందే వివరించాడు అతను.

"అవతల ఎడం వయిపు వరండాలో చివర్న ఉన్న శవాల్లో ఇద్దరివి నాకు తెలుసండి. మా పక్క ఇంటివాళ్ళు. అతను నారాయణ అని తాలూకాఫీసులో గుమస్తా అతనూ, భార్యా, కొడుకూ ముగ్గురూ పోయారు. వాళ్ళకెవరూ దగ్గర బంధువులు లేరు. మీరు అనుమతిస్తే నేనే తీసుకెళ్ళి, జరగవలసింది చూసుకుంటాను."

అతను చెబుతున్న ముగ్గురి దేహాలని ఈశ్వర్రావు చూసాడు. భార్యాభర్తలిద్దరిచేతులు కలిసి ఉన్నాయి, పిల్లవాడు కాలి, తండ్రి గుండెలమీద అతుక్కుపోయి ఉన్నాడు.

"వెళ్ళు" అన్నట్లుగా చేత్తోనే సైగ చేశాడు సుందరానికి.

"అదృష్టవంతులు, భార్య, భర్త బిడ్డ ముగ్గురూ ఒకేసారి పోయారు ఎవరికీ కష్టం కలక్కుండా" అనుకున్నాడు ఇనస్పెక్టర్. అతను సర్కస్ దగ్గర విడిచిన అతని తల్లి భార్య, పిల్లల మృతదేహాలు కూడా అతనికింతవరకూ దొరకలేదు. బావురుమని పైకి ఏడ్వెయ్యలేని తన చేతకానితనానికి, లోలోపల కుళ్ళిపోతూ శిలా ప్రతిమలా కూర్చున్నాడు ఈశ్వర్రావు. ❋



## ఏమిట్రా!

"నువు నచ్చలేదని చెప్పిన సినిమా లన్నీ మీ నాన్న చాలా బాగున్నాయంటా డేమిట్రా?" అడిగాడు మధు, రవిని.

"అవన్నీ ముసలి హీరో, హీరోయిన్ పిక్చర్లులే...." చెప్పాడు రవి.

–బి. ఎ. రాజు (పాలకొండ)




విక్రయశాలలు : ఆంధ్రప్రదేశ్ : 21-7-802, హైకోర్టు ఎదుట, హైదరాబాద్-500 002.
కర్ణాటక : 2 బి.వి.కె. అయ్యంగార్‌రోడ్, బెంగుళూర్.